

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



జగన్ ట్వీట్లు..
నిజాలకు తూట్లు

7



## మరో అడుగు ముందుకి..!

- ఊపందుకుంటున్న రాజధాని నిర్మాణ ప్రణాళిక
- రూ.15వేల కోట్ల సీఆర్డీఏ ప్రతిపాదనలకు కేంద్రం ఓకే
- వరల్డ్ బ్యాంకు, ఏడీబీ ద్వారా నిధుల సర్దుబాటు
- నిధుల వినియోగానికి అనుమతిస్తూ రాష్ట్రం ఉత్తర్వు
- ప్రణాళిక అమలు తీరుపై సీఆర్డీఏకు దిశానిర్దేశం
- బ్యాంకులతో సీఆర్డీఏ ఒప్పందాలే తరువాయి..
- నేడో రేపో ఢిల్లీ వెళ్లనున్న సీఆర్డీఏ కమిషనర్..
- నిధులు విడుదలైతే.. 'అమరావతి' పరుగులే!

ఏపీ సార్థక నామ ప్రాజెక్టులైన అమరావతి, పోలవరం సుస్థిరాభివృద్ధి పనులను ఏడాది చివరినుంచి మొదలుపెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు పడుతున్నాయి. రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇవ్వనున్న నిధుల వినియోగానికి ప్రభుత్వం తాజా ఉత్తర్వులిస్తూ.. ప్రాజెక్టులో ఏయే అంశాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్న అంశంపైనా సీఆర్డీఏకు దిశానిర్దేశం చేసింది. దీంతో అమరావతి నిర్మాణ ఘట్టం మరో అడుగు ముందకేసినట్టయ్యింది.

2

### పొలిటికల్ పెన్‌కౌంటర్



మంచిని ఓర్వలేని ఒంటరి జగన్.. తన సహజ నైజాన్ని ఎప్పటికప్పుడు బయట పెట్టుకుంటూనే ఉన్నాడు. చంద్రబాబు గురించి చెప్పాలంటే మాయచేస్తాడు, మభ్యపెడతాడు, చివరకు మోసం చేస్తాడంటూ ట్వీట్ చేసి -అక్కసుతో ఎంత కుమిలిపోతున్నాడో తనకుతానే బయటపెట్టుకుంటున్నాడు.

పనీపాటు లేని జగను
మొదలెట్టెను నాటకం!
జనంలోన చేస్తున్నదు
అర్జీలతో బూటకం!!

అధికారం ఉన్ననాడు
పట్టలేదు సమస్యలు!
జనం జెల్ల కొట్టగానె
ఏరుతుండు తప్పొప్పులు!!

జనమంతా చూస్తున్నరు
జగనువన్ని డ్రామాలు!
అక్కసుతో రగులుతుండ్రు
పెయిడు బ్యాచ్ సైకోలు!

సైకోగాళ్ల మేళమంత
చెదిరిపోయె.. తలో దిక్కు
కాలమెంత కఠినమాయె
జగనుకేది.. లేదు దిక్కు!

-మహాదేవ

## మనసున్న మారాజు

- ఒక్క ఫోన్‌కాల్‌కే స్పందించిన ఐటీ మంత్రి..
- ఎడారి కష్టాలనుంచి విముక్తి కల్పించిన యువనేత
- గల్ఫ్ బాధితుల జీవితాల్లో కొత్త వెలుగులు
- జీవితాంతం రుణపడి ఉంటామంటున్న బాధితులు



నాయకుడంటే -పదిమందికి ముందు నడిచేవాడు కాదు. పదిమందితో కలిసి నడిచేవాడు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన దగ్గర్నుంచీ లోకేష్ అనుసరిస్తున్న విధానమదే. అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ నేటి యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తున్నారు ఐటీ మంత్రి నారా లోకేష్. సమస్య ఎంత పెద్దదైనా, ఎంత జటిలమైనదైనా తన దృష్టికి వచ్చిన మరుక్షణం స్పందించడం, పరిష్కరించే వరకూ వెంటపడటం -ప్రజాసేవలో మంత్రి లోకేష్ నిబద్ధత, చిత్తశుద్ధికి నిలువుటద్దం. చాలీచాలని ఆదాయాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలినుంచి గట్టేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజంట్ల చేతిలో మోసపోగా, నేనున్నానంటూ వారికి ఆపన్నహస్తం హస్తం అందించారు యువనేత లోకేష్. ఏజంట్ల మోసానికి గురై గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 20మందిని స్వస్థలాలకు రప్పించి.. వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు.

5



నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు ఆరంభమవుతున్నాయి. ఈ నేపథ్యంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల రావు, రాష్ట్ర బీసీ సంక్షేమ కారదర్శి పోలా భాస్కర్, శాసన సభ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్‌తో సమావేశమయ్యారు. బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై సుదీర్ఘ సమీక్ష నిర్వహిస్తున్న శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు



## పోలీసులను బెదిరిస్తే.. ఖబడ్దార్

హెచ్చరించిన పవన కళ్యాణ్

6



4

## సింపుల్ గవర్నమెంట్.... ఎఫెక్టివ్ గవర్నెన్స్....

- ప్రభుత్వ విధానమే మీ నినాదం కావాలి
- పదవులే బాధ్యతగా ప్రజలకు సేవచేయండి
- పోరాటం, కష్టం, త్యాగం, విధేయత ఆధారంగా పదవులు
- 30వేల దరఖాస్తులు పరిశీలించాం..
- కష్టపడినవాళ్లకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది..
- పదవులు పొందిన అందరికీ అభినందనలు: చంద్రబాబు



# మరో అడుగు ముందుకి..!

- ఊపందుకుంటున్న రాజధాని నిర్మాణ ప్రణాళిక
- రూ.15వేల కోట్ల సీఆర్డీఏ ప్రతిపాదనలకు కేంద్రం ఓకే
- వరల్డ్ బ్యాంకు, ఏడీబీ ద్వారా నిధుల సర్దుబాటు
- నిధుల వినియోగానికి అనుమతిస్తూ రాష్ట్రం ఉత్తర్వు
- ప్రణాళిక అమలు తీరుపై సీఆర్డీఏకు దిశానిర్దేశం
- బ్యాంకులతో సీఆర్డీఏ ఒప్పందాలే తరువాయి..
- నేడో రేపో ఢిల్లీ వెళ్లనున్న సీఆర్డీఏ కమిషనర్..
- నిధులు విడుదలైతే.. 'అమరావతి' పరుగులే!

అమరావతి (చైతన్య రథం): ఏపీ సార్థక నామ ప్రాజెక్టులైన అమరావతి, పోలవరం సుస్థిరాభివృద్ధి పనులను ఏడాది చివరినుంచి మొదలు పెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రానికి ప్రాణప్రదమైన రెండు ప్రాజెక్టుల విషయంలో ఇప్పటికే సమీక్షలమీద సమీక్షలు నిర్వహించి.. ప్రణాళికా అమలుపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయడం తెలిసిందే. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలన్న లక్ష్య ఛేదనకు అనుగుణంగా వేగంగా అడుగులేస్తోంది ఎన్డీయే సర్కారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు ప్రణాళిక అమలు తీరుతెన్నులపై దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు -తాజాగా ప్రజా రాజధాని అమరావతి ప్రాజెక్టునూ మరో అడుగు ముందుకు తీసుకెళ్లారు. రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇవ్వనున్న నిధుల వినియోగానికి ప్రభుత్వం తాజా ఉత్తర్వులిస్తూ.. ప్రాజెక్టులో ఏయే అంశాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్న అంశంపైనా సీఆర్డీఏకు దిశానిర్దేశం చేసింది. దీంతో అమరావతి నిర్మాణ ఘట్టం మరో అడుగు ముందుకేసినట్టయ్యింది.

కేంద్ర బడ్జెట్ సమయంలో -ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేస్తూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తున్నట్టు ప్రకటించడం తెలిసిందే. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులూ ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందనీ ప్రామిస్ చేశారు. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసంతో దారుణంగా దెబ్బతిన్న రాజధానికి.. వనరులు సమీకరించడమే అతి పెద్ద సమస్యగా మారిన నేపథ్యంలో కేంద్రం చేసిన ప్రకటన ఏపీకి పెద్ద ఊరటయ్యింది. కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించిన సమయంలోనే.. -అమరావతి పనుల ప్రారంభానికి ఉన్న అవరోధాలను చక్కదిద్ది నాలుగు నెలల్లోనే పనులు ప్రారంభించుకోవాలని అప్పట్లో సీఎం చంద్రబాబు సైతం ప్రకటించారు. అన్నట్టుగానే ఈ డిసెంబరుకు అమరావతి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కేంద్రం ఇచ్చిన హామీ మేరకు -ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.15 వేల కోట్ల నిధుల సర్దుబాటుకు ఏర్పాట్లు చేసింది. ఈ ప్రతిపాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు సైతం ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్లమేర ఆర్థిక సాయం అందించేందుకు ముందుకొచ్చాయి. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో రూ.15 వేల కోట్ల నిధుల వినియోగానికి సంబంధించి ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేయడం తాజా పరిణామం. అమరావతి అభివృద్ధి కోసం



ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసంతో దారుణంగా దెబ్బతిన్న రాజధానికి.. వనరులు సమీకరించడమే అతి పెద్ద సమస్యగా మారిన నేపథ్యంలో కేంద్రం చేసిన ప్రకటన ఏపీకి పెద్ద ఊరటయ్యింది. కేంద్రం తన నిర్ణయాన్ని ప్రకటించిన సమయంలోనే.. -అమరావతి పనుల ప్రారంభానికి ఉన్న అవరోధాలను చక్కదిద్ది నాలుగు నెలల్లోనే పనులు ప్రారంభించుకోవాలని అప్పట్లో సీఎం చంద్రబాబు సైతం ప్రకటించారు. అన్నట్టుగానే ఈ డిసెంబరుకు అమరావతి పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.



ప్రణాళికలు అమలు చేయాలని, ముఖ్యంగా, రోడ్లు, జలవనరులకు సంబంధించిన ప్రాజెక్టులు ఈ నిధులతో చేపట్టాలంటూ ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో సీఆర్డీయేకి దిశానిర్దేశం చేసింది. అంటే, ప్రధాన రహదారులు, డక్టు, డ్రెయిన్లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్లు, సురక్షిత తాగునీరులాంటి సదుపాయాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, పర్యావరణహిత నిర్మాణాలు, మెరుగైన ఉపాధి అవకాశాల కోసం నిధులు వెచ్చించాలని ప్రభుత్వం సూచించింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకునుంచి నిధులు అందుకునేందుకు సీఆర్డీయే కమిషనర్‌కు అధికారాలు కల్పిస్తున్నట్టూ రాష్ట్ర ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు ఏపీ మున్సిపల్ శాఖ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.అనంతరాము పేరిట తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. మరోపక్క అమరావతి అభివృద్ధికి సీఆర్డీయే పంపిన ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదం తెలిపింది. ఇక ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు సీఆర్డీఏతో ఒప్పందాలు చేసుకుని, నిధులు విడుదల చేయాల్సి ఉంది. అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధారంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటుకు నిర్ణయించారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులతోపాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ సీఆర్డీఏ కమిషనర్ ఆధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమే.. మరో అడుగు ముందుకు వేయడం. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఢిల్లీ వెళ్లనున్న సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్.. సోమ, మంగళవారాల్లో ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులనుంచి రుణ సహకారంపై ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉందంటున్నారు. ఆ ఘట్టం సైతం పూర్తై.. నిధుల విడుదల మొదలైతే.. అమరావతి నిర్మాణ పనులు పరుగందుకోవడం ఖాయం.

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమరావతి నిర్మాణంపై దృష్టి సారించింది. ఐదేళ్లలో అడవిలా మారిపోయి.. రోడ్లు, కాలువలు, రైతులకు ఇచ్చిన స్థలాలు ఎక్కడున్నాయో తెలియని దుస్థితిలో ఉన్న రాజధానిలో ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభించింది. రాజధాని మొత్తంలో కంపచెట్లను తొలగించేందుకే రూ.36 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి టెండర్లు పిలిచింది. మధ్యలో నిలిచిపోయిన రహదారులు, ఇతర ప్రధాన మౌలిక వసతులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అఖిల భారత సర్వీసుల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల సమీకరణకు మార్గాలు అన్వేషిస్తూనే.. కేంద్రం నుంచి ఆర్థిక సర్దుబాటుకు మార్గం సుగమం చేసింది.

రాజధానిలో ప్రధాన మౌలిక వసతుల పనులు, రైతులకు స్థలాలిచ్చిన ఎల్పీఎస్ లేఅవుట్లో మౌలిక వసతుల కల్పనకు రూ.50 వేల కోట్లకు పైగా వ్యయమవుతుందని మునుపటి తెదేపా ప్రభుత్వం అంచనాలు రూపొందించింది. రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలిచింది. రూ.5 వేల కోట్లకు పైగా పనులు పూర్తయ్యాయి. గతంలో చేసిన పనులకు గుత్తేదారులకు రూ.1,300 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. రాజధాని పనులు మళ్లీ ప్రారంభించేందుకు గుత్తేదార్లు సిద్ధంగా ఉన్నారు. వారికి పెండింగ్ బకాయిలు చెల్లిస్తే ఉత్సాహంగా పనులు మొదలుపెడతారు. అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచీ కూటమి ప్రభుత్వం అందుకు అనుగుణంగా రంగం సిద్ధం చేస్తూ వచ్చింది. జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేస్తూనే.. మళ్లీ డీపీఆర్‌లు, అంచనాలు సిద్ధం చేశామన్నది మున్సిపల్ మంత్రి పి.నారాయణ కొద్దిరోజులుగా చెప్తోన్న మాట. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు అందుబాటులోకి రాగానే.. రాజధానిలో నిలిచిపోయిన పనులన్నీ సమాంతరంగా మొదలుపెడతామని మంత్రి చెప్తున్నారు.

ప్రధాన మౌలిక వసతుల పనులు కొలిక్కి..

ప్రపంచస్థాయి ప్రమాణాలతో రాజధానిలో ప్రధాన రహదారులు, వంతెనలు, వరదనీరు, మురుగు నీటిపారుదల వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్, ఫుట్‌పాత్‌లు, సైకిల్ ట్రాక్‌ల అభివృద్ధి, కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం, విద్యుత్ సదుపాయాలు, నీటిసరఫరా వంటి మౌలిక వసతులకు రూ.17,000 కోట్లు ఖర్చవుతుందని అప్పట్లో అంచనా వేశారు. వాటిలో సుమారు రూ.3,500 కోట్ల పనులు పూర్తయ్యాయి.

రాజధాని పరిపాలన నగరంలో హైకోర్టు, సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాల టవర్లు, న్యాయమూర్తులు, మంత్రుల నివాస భవనాలు, ఎమ్మెల్యేలు, అధికారులు నివాస భవనాల టవర్ల నిర్మాణానికి రూ.8,700 కోట్లు ఖర్చవుతుందని అంచనా. వాటిలో రూ.1,505 కోట్ల పనులు పూర్తయ్యాయి. ఎల్పీఎస్ లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పనకు మరో రూ.20 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఆ అంచనాలన్నీ ఇప్పుడు పెరగొచ్చు.

కేంద్ర ప్రభుత్వం సమకూర్చే రూ.15 వేల కోట్ల నిధులతో రాజధానిలోని ప్రధాన మౌలిక వసతుల పనుల్ని, పరిపాలన నగరంలో భవనాల్ని దాదాపుగా ఒక కొలిక్కి తెచ్చే అవకాశం లేకపోలేదు. ప్రధాన మౌలిక వసతుల నిర్మాణం మొదలైతే.. రాజధానిలో భూములు తీసుకున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కూడా నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకొస్తాయన్నది ప్రభుత్వ అంచనా.

# ముప్పైయేళ్ల చంద్రన్న స్మార్ట్ అండ్ హార్డ్‌వర్క్

# అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయానికి పట్టం

సెప్టెంబరు 1, 1995న శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా తొలుత బాధ్యతలు చేపట్టి సెప్టెంబరు 1, 2024 నాటికి 30వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంలో.. మహోజ్వల విజయాలు కొన్ని.

## విజనరీ లీడర్ మన చంద్రన్న




# నాగరికతకు దర్పణం రోడ్లు

1. ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు నిధులతో 51 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
2. నవ్యాంధ్రలో 26 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
3. నేడు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతోంది.
4. ఉమ్మడి రాష్ట్రంలో 12,977 కొత్త బస్సులు కొనుగోలు చేసి గిన్నిస్ బుక్ రికార్డు సాధించారు
5. స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారులు నెల్లూరు-చెన్నైతో ప్రారంభం
6. జగన్ పాలనలో 46 వేల కిలోమీటర్ల రోడ్లు గుంతలమయమయ్యాయి, ఒక తట్టెడు మట్టి వేయలేదు.



# సింపుల్ గవర్నమెంట్..

# ఎఫెక్టివ్ గవర్నెన్స్...



- ప్రభుత్వ విధానమే మీ నినాదం కావాలి
- పదవులే బాధ్యతగా ప్రజలకు సేవచేయండి
- పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- 'పనిచేసే వారికి న్యాయం' ఎంపిక ప్రాతిపదిక
- పోరాటం, కష్టం, త్యాగం, విధేయత ఆధారంగా పదవులు
- 30వేల దరఖాస్తులు పరిశీలించాం..
- సమర్థత చాటిన బూత్‌స్థాయి శ్రేణులకూ రాష్ట్రస్థాయి పదవులు
- కష్టపడినవాళ్లకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది..
- కార్పొరేషన్ల డైరెక్టర్ల పందేరం త్వరలోనే..
- పదవులు పొందిన అందరికీ అభినందనలు

*- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన*

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రెండవ లిస్టులో నామినేటెడ్ పదవులు పొందినవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన ప్రభుత్వం... రెండోలిస్టులో ఏకంగా 62 మందికి చైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టింది. సుదీర్ఘ కసరత్తు తరువాత.... పదవుల కోసం వచ్చిన 30 వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి -నేతలను వివిధ పోస్టులకు ఎంపిక చేశారు. వీటిలో 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా... క్యాబినెట్ హెూదాతో రెండు సలహాదారు పోస్టులున్నాయి. పదవులు పొందిన అందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "కూటమి ప్రభుత్వంలో మీరు మంచి అవకాశాలు పొందారు. మనది పొలిటికల్ గవర్నెన్స్ అనే విధానం. ఇది గతంలోనే చెప్పాను. పొలిటికల్ గవర్నెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశాం. పొలిటికల్ గవర్నెన్స్ అంటే ప్రజలకు చేసే మంచిలో మీరూ భాగస్వాములు కావడమే. తద్వారా మరింత ఖచ్చితత్వంతో, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుంది. అందుకే మీకొచ్చిన పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం పనిచేయాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.... పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి' అని పేర్కొన్నారు. 'పదవుల ఎంపికపై సుదీర్ఘమైన, పటిష్టమైన కసరత్తు చేశాము. ఎంతోమంది ఆశావాహులు ఉన్నారు. అయితే కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశాము. పార్టీ కోసం మీ పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికల్లో సరైన వ్యక్తికి సరైన చోట టిక్కెట్ అనే విషయంలో అనుసరించిన విధానం మంచి ఫలితాన్ని ఇచ్చింది. స్వయంగా ప్రజలనుంచి మీ ఎమ్మెల్యేగా ఎవరిని కోరకుంటున్నారు అని ఐవిఆర్ఎస్ ద్వారా తెలుసుకుని... ప్రజామోదం ఉన్నవారికే టిక్కెట్లు ఇచ్చాము. ప్రజలు ఆ విధానాన్ని స్వాగతించారు. అందుకే చరిత్రలో లేని విధంగా 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమికి పట్టంకట్టారు. నేడు పదవుల విషయంలోనూ అదే సూత్రాన్ని అవలంభించాం. ముఖ్యంగా తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులిచ్చాం. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని ఐదేళ్లు ధైర్యంగా నిలబడిన వారికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చాం. కేసులు, దాడులు, వేధింపులకు గురైన వారిని గుర్తుపెట్టుకుని గౌరవించాం. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్‌స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా మన తెలుగుదేశం నిలుస్తుంది. చాలామంది బూత్ ఇన్‌ఛార్జిలు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, గ్రామ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చాము. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులు ఇస్తాము. గత ఐదేళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, మెంబర్‌షిప్ కార్యక్రమంలో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల ద్వారా మరోసారి అందిరికీ అర్థమైంది. మీకు పదవులు వచ్చాయి. మీతో పాటు ఇంకా చాలామంది పార్టీ కోసం శ్రమించారు. పనిచేసిన వారికి న్యాయం చేసే క్రమంలో జరిగిన తొలి ఎంపికల్లో మీరు అవకాశం పొందారు. రానున్న రోజుల్లో ఇతరులకు కూడా తగిన విధంగా అవకాశాలు కల్పించి, గౌరవిస్తాం. ఇంకా చాలామందికి ఆయా కార్పొరేషన్‌ల డైరెక్టర్లుగా, ఇతర పదవులు ఇస్తాం" అని ముఖ్యమంత్రి ప్రకటనలో పేర్కొన్నారు. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పనిచేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. సింపుల్ గవర్నమెంట్....ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే మన నినాదాన్ని గుర్తుపెట్టుకుని ప్రజలతో మమేకమై పనిచేయాలని పదవులు పొందిన వారికి సీఎం సూచించారు. పదవులు వచ్చిన వారు ప్రజలతో మరింత సౌమ్యంగా, గౌరవంగా ఉండాలని.... ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి అనేది కనిపించకూడదని.... అప్పుడే ప్రభుత్వంతోపాటు మీకూ మంచి పేరు వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# చేనేతలను ఆదుకుంటాం

## కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన లోకేష్



అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసానిచ్చారు. మంగళగిరి-విజయవాడ బైపాస్‌లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్‌కు శంకుస్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌కు పీఐడబ్ల్యూఏ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకుపైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటుచేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున అధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు. పీఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.







# మనసున్న మా రాజు

## ఒక్క ఫోన్‌కాల్‌కే స్పందించిన ఐటీ మంత్రి..

## ఎడారి కష్టాలనుంచి విముక్తి కల్పించిన యువనేత

## గల్ఫ్ బాధితుల జీవితాల్లో కొత్త వెలుగులు

## జీవితాంతం రుణపడి ఉంటామంటున్న బాధితులు

అమరావతి (చైతన్యరథం) : రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి అధికారంతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ నేటి యువతకు కాదు కాకలు తీరిన ప్రజా ప్రతినిధులకు కూడా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారు. సమస్య ఎంత పెద్దదైనా, ఎంత జటిలమైనదైనా తన దృష్టికి వచ్చిన వెనువెంటనే స్పందించడం, పరిష్కారమయ్యే వరకు వెంటపడడంలో తనకు తానే సాటి అనిపించుకుంటున్నారు. ప్రజాసేవలో మంత్రి లోకేష్ నిబద్ధత, చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. చాలీచాలని ఆదాయాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవులు కష్టాల కడలి నుంచి గట్టేందుకు ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోతున్నవారికి నేనున్నానంటూ వారికి ఆపన్నహస్తం హస్తం అందించారు యువనేత లోకేష్. ఏజెంట్ల మోసానికి గురై గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 20 మందిని స్వస్థలాలకు రప్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని వాట్సాప్, ట్విట్టర్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ఇచ్చిన మెసేజ్ వచ్చిందటే చాలు వెంటనే మెరుపువేగంతో స్పందించారు. కేవలం ప్రభుత్వ పరంగానే గాక తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా పనిచేసే ఎన్ఆర్ఐ టీడీపీ బృందాలను రంగంలోకి దించి ఎడారి కష్టాల నుంచి గట్టెక్కించారు. అక్కడ తాము ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులను తలచుకుంటున్న బాధితులు ముగిసి పోయిందనుకున్న తమ జీవితాలకు మంత్రి లోకేష్ ప్రాణం పోశారని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారు. ప్రజాసేవ చేయాలంటే కేవలం అధికారం మాత్రమే ఉంటే సరిపోదు. ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే మంచి మనసుకూడా ఉండాలని నిరూపించారు మంత్రి నారా లోకేష్.





### జీవితాంతం రుణపడి ఉంటా!

ఆర్థిక పరిస్థితి బాగోలేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం కువైట్ వెళ్లాను. కనుచూపు మేరలో ఎటువంటి జనావాసాలు లేని ఎడారి ప్రాంతంలో గుర్రాలు, ఒంటెలు, కుక్కలు వంటి పెంపుడు జంతువులకు ఆహారం, నీరు అందించే పని నాకు ఇచ్చారు. అక్కడ ఏర్పాటుచేసిన భారీ షెడ్లలో ఉండటానికి ఎటువంటి కనీస సౌకర్యాలు లేవు. 50డిగ్రీలకు పైగా మండే ఎండల్లో నీటి కోసం నేను 2కి.మీ.ల దూరం వెళ్లాల్సివచ్చేది. నాకు సరిగా భోజనం కూడా పెట్టేవారు కాదు. నా భార్య, బిడ్డలు గుర్తొచ్చి కళ్లు కాయలు కాచేలా ఏడ్చేవాడ్ని. అక్కడ నా గోడు వినే నాథుడే లేడు. నా జీవితం ఆ ఎడారిలోనే ముగిసిపోతుందని అనుకున్నాను. నా కష్టాలను సెల్ ఫోన్ లో వీడియో తీసి రాష్ట్రంలో ఉన్న నా మిత్రులకు పంపాను. సోషల్ మీడియా ద్వారా నా కష్టాలను తెలుసుకున్న మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. వారి టీమ్ నేను ఉన్న ప్రాంతాన్ని కనుగొన్నారు. ఏజంట్లు నన్ను మోసం చేసిన విషయాన్ని వారికి చెప్పాను. వెంటనే వారు ఎంబసీతో మాట్లాడి నన్ను స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేశారు. నన్ను కువైట్ ఎడారి కష్టాలనుంచి బయటకు తెచ్చి పునర్జన్మ నిచ్చిన మంత్రి లోకేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను.

-చింతపర్తి శివ,
వాల్మీకిపురం మండలం, అన్నమయ్య జిల్లా.

### ముక్కు, నోట్లో నుంచి రక్తంపడినా కనికరించలేదు

ఇక్కడ చాలీచాలని ఆదాయంతో బిడ్డలను పోషించుకునే దారిలేక హౌస్ మెయిడ్ పనికోసం ఏజెంట్ ద్వారా ఒమన్ వెళ్లాను. అక్కడకు వెళ్లాక రేయింబవళ్లు పనిచేయించేవారు. ముక్కు, నోటి నుంచి రక్తం వచ్చినా నన్ను పట్టించుకునేవారు లేరు. ఆ సమయంలో బిడ్డలు గుర్తొచ్చి కుమిలికుమిలి ఏడ్చాను. ఏజంట్లు నన్ను మోసం చేసిన విషయాన్ని నా మామ, మరిదిలకు ఫోన్‌లో తెలియపర్చాను. నేను ఫోన్ లో మాట్లాడుతున్నానని తెలిసి నా ఫోన్ కూడా లాగేసుకున్నారు. మా కుటుంబసభ్యులు రాజానగరంలో టీడీపీ నాయకుల ద్వారా విషయాన్ని మంత్రి లోకేష్‌కు చేరవేశారు. వెంటనే ఆయన ఒమన్‌లోని ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులకు చెప్పడంతో వారు నేను ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. తొలుత లక్ష రూపాయలు ఇస్తేగానీ నన్ను వెనక్కి పంపనని అక్కడ ఏజంట్



చెప్పారు. తర్వాత ఆ దేశంలోని ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు ఏజెంటు, ఎంబసీతో మాట్లాడి నన్ను స్వస్థలానికి పంపించారు. ఆ నరకం నుంచి మళ్లీ ఇంటికి రావడానికి మంత్రి లోకేష్ చేసిన సాయం నా జీవితాంతం గుర్తుంటుంది.

-కొత్తపల్లి ప్రియాంక,
రఘునాథపురం, రాజానగరం మండలం.

### చీకటిగదిలో బంధించారు.. వారంపాటు నరకం చూశా

దుబాయ్ సేట్ ఇంటిలో వంట పనికోసమని చెబితే ఏజంటు ద్వారా మస్కట్ వెళ్లాను. అక్కడకు వెళ్లగానే నా ఫోను, పాస్ పోర్టు లాగేసుకున్నారు. మూడు రోజులకు ఒకసారి మాత్రమే నా కుటుంబ సభ్యులతో ఫోన్ మాట్లాడనిచ్చేవారు. భారీ బిల్డింగ్ మూడు ఫ్లోర్లను శుభ్రం చేయడం, వంటపని, పిల్లలను చూసుకునే పనులన్నీ నా ఒక్కదానితోనే విశ్రాంతి లేకుండా చేయించేవారు. సమయానికి సరైన భోజనం కూడా ఉండేది కాదు. నేను పడుతున్న కష్టాలను కుటుంబ సభ్యులకు తెలియజేయగా, వారి ద్వారా మస్కట్‌లోని ఎంబసీకి ఫిర్యాదు చేశాను. ఈ విషయం తెలుసుకొని వారంరోజుల పాటు నన్ను



చీకటిగదిలో బంధించారు. అక్కడి ఏజంట్ నాపై చేయికూడా చేసుకున్నారు. నా కుటుంబసభ్యులు నా సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో, అక్కడ ఉన్న వాళ్ల టీమ్ సభ్యులు ఎంబసీద్వారా ఏజంటుతో మాట్లాడి నన్ను విడిపించి స్వదేశానికి రప్పించారు. నేను స్వస్థలానికి వచ్చి రెండు నెలలైంది. భీమవరంలోని ఒక హాస్పటల్ లో నర్సుగా పనిచేస్తున్నాను. మంత్రి లోకేష్ చేసిన సాయాన్ని నేను, నా కుటుంబసభ్యులు ఎప్పటికీ మర్చిపోము. ఆయనకు మా కృతజ్ఞతలు.

-చిగురుపాటి బేబి,
భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా.

### మళ్లీ తిరిగి వస్తానని అనుకోలేదు

వంట పనికోసమని చెబితే ఏజంట్ ద్వారా కువైట్ వెళ్లాను. తీసుకెళ్లేటపుడు నెలకు రూ.52వేల జీతం అని చెప్పారు. అక్కడకు వెళ్లాక హౌస్ మెయిడ్ పని అప్పగించారు. నేను మోసపోయానని అర్థమైంది. రోజుకు 20గంటలకు పైగా పనిచేయించేవారు. నెలరోజులు గడిచాక 22వేలు మాత్రమే ఇచ్చారు. మోసపోయిన విషయాన్ని నా భర్తకు తెలియజేశాను. కారిడార్, లాన్లు శుభ్రం చేయడంతోపాటు ప్రతిరోజూ 13 బాత్రూమ్ లు కడిగించేవారు. విరామం లేకుండా పనిచేయడంతో ఎడమ చేయి నరం దెబ్బతింది. అక్కడ 3సార్లు హాస్పటల్ కు తీసుకెళ్లినా నయం కాలేదు. నేను పడుతున్న ఇబ్బందులను నా భర్తకు చెప్పడంతో ఆయన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిగారి ద్వారా మంత్రి లోకేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన ఎపి ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులను అలర్ట్ చేశారు. కువైట్ లో ఉన్న ఎన్ఆర్ఐ టీడీపీ వారు ఎంబసీ, ఏజెంట్లతో మాట్లాడి నన్ను స్వస్థలానికి పంపించే ఏర్పాట్లు చేశారు. అక్కడ తీవ్ర అనారోగ్యం పాలైన నేను ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉండి ట్రీట్ మెంట్ తీసుకుంటున్నాను. మళ్లీ తిరిగి వస్తానో, రానోనని తీవ్ర ఆందోళనకు గురైన నన్ను ఇక్కడకు రప్పించడానికి చొరవ చూపిన మంత్రి లోకేష్ బాబుకు మా కుటుంబం రుణపడి ఉంటుంది.

-నమిడి ప్రమీల,
అనపర్తి, తూర్పుగోదావరి జిల్లా.



### లోకేష్ చొరవ వల్లే తిరిగి రాగలిగాను

ఇంట్లో పని కోసమని చెప్పి సౌదీ తీసుకెళ్లారు. అక్కడకు వెళ్కాక ఎడారిలోకి గొర్రెలు, ఒంటెలకు కాపలా పెట్టారు. సరైన భోజనం ఉండేదికాదు. నోటివెంట రక్తం పడింది, పట్టించుకునే దిక్కులేదు. నా దుస్థితిని సెల్ ఫోన్‌లో వీడియో తీసి మిత్రులకు పంపాను. వారు ట్విట్టర్ ద్వారా మంత్రి లోకేష్ బాబుకు తెలియజేశారు. వెంటనే ఆయన స్పందించి ఎన్నారై టీడీపీ వారిని నా వద్దకు పంపారు. ఎంబసీతో మాట్లాడి నన్ను మళ్ళీ స్వస్థలానికి రప్పించారు. లోకేష్ బాబు చొరవ చూపకపోతే తిరిగి వచ్చేవాడిని కాదు. ఆయన మేలు జీవితంలో మర్చిపోలేను.

-సరెళ్ళ వీరేంద్ర కుమార్,
ఇసుకపూడి, లంబాజీపేట మండలం.

# జగన్ ట్వీట్లు.. నిజాలకు తూట్లు

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్**

అమరావతి చైతన్యరథం: మాజీ సీఎం జగన్ ట్వీటర్‌లో వ్యక్తం చేసిన అంశాలన్నీ అబద్ధాల పుట్ట అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మాజీ సీఎయం జగన్ చేసిన ట్వీట్లపై విరుచుకు పడ్డారు. ఆయన పార్టీ నేతలు కూడా ఆత్మ విమర్శ మాని ఎదురుదాడిలో మునిగిపోతు న్నారన్నారు. జగన్ వంటి దోపిడీదారే వ్యవస్థీకృత నేర రాజకీయాలు చేస్తాడన్నారు. 2004లో కేవలం రెండు కోట్ల రూపాయల లోపు ఆస్తి ఉన్న జగన్‌కు లక్షల కోట్ల ఆస్తి ఎలా వచ్చిందని ప్రశ్నించారు. తన తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని మితిమీరి దోపిడీ చేశాడని సీబీఐ ఛార్జిషీట్లలో లేదా అని నిలదీశారు. చట్టబద్ధ వ్యాపారం, పాలన చేసే చంద్రబాబుకు వ్యవస్థీకృత నేర రాజకీయాల అవసరం లేదన్నారు. ఉచ్చనీచాలు మరచి మహిళల శీలహననం చేసే అపర దుశ్శాసనుల భరతం పట్టడం వ్యవస్థీకృత నేరమా అని ప్రశ్నించారు.

జగన్ తన దుష్ట లక్షణాల్ని ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం అలవాటుగా మార్చుకున్నారన్నారు.

జగన్ ట్వీట్‌లో సారాంశం నేరాల సమర్ధన పరనింద తప్ప ఆత్మ విమర్శ లేదన్నారు. అబ్ధాలతో ఎదురుదాడి చేసే నేత రాజకీయ భవిత కనుమరుగౌతుందనేది చారిత్రక సత్యమన్నారు.

**ఎక్స్ వేదికగా జగన్ అబద్ధపు ఆరోపణ నెం.1 :** "వ్యవస్థీకృత నేర రాజకీయాల్లో చంద్రబాబు బరితెగింపు"

**నిప్పులాంటి నిజం :** చట్టబద్ధంగా 35 ఏళ్ల నుండి ఒకే ఒక్క పరిశ్రమ నడుపుతూ లక్షలాది పాడి రైతులకు, వినియోగదారులకు నమ్మకమైన సేవ చేస్తూ సక్రమంగా ప్రభుత్వానికి పన్ను చెల్లిస్తున్న చంద్రబాబు కుటుంబా నికి వ్యవస్థీకృత నేర రాజకీయాలు చేయాల్సిన అవసరం ఏముంది? వ్యవస్థీకృత నేరాలు చేసేవారు తమ కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు ప్రతిఏటా బహిరంగంగా ప్రజలకు చెబుతారా? చంద్రబాబు లాగా జగన్ తన కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలు బహిరంగంగా ఎందుకు ప్రకటించడంలేదు? 2004 లో 2 కోట్ల లోపు ఆస్తి ఉన్న జగన్‌కు నేడు లక్షల కోట్ల ఆస్తికి ఎలా పడగలెత్తారు? చట్టబద్ధమైనవి మరియు సూట్ కేసు కంపెనీలు అన్నీ కలిపి 50కి పైగా కంపెనీలు ఎలా వచ్చాయి?

వ్యవస్థీకృత దోపిడీ,నేర రాజకీయాలతోనేనని సీబీఐ చార్జిషీట్లు స్పష్టం చేయడంలేదా? మీ కుటుంబం దోపిడీ ఆస్తుల పంపకం బజారున పడింది అందుకే కదా? దీన్ని డైవర్షన్ చేయడానికి చివరకు తల్లి, చెల్లి శీల హన నానికి బరితెగించింది వ్యవస్థీకృత జగన్ సోషల్ మీడి యా సైకోలు కాదా? దోపిడీ దారే వ్యవస్థీకృత నేర రాజ కీయాలు చేస్తారు. చివరకు చిన్నాన్నను క్రూరంగా చంపిన నేరస్థులకు కొమ్ము కాయడానికి బరితెగిస్తారు. చట్టబద్ధమైన వ్యాపారం, పాలన చేసే చంద్రబాబుకు వ్యవస్థీకృత నేర రాజకీయాలు చేయాల్సిన అవసరం ఏముంది? చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ పాలనకు బ్రాండ్ అంబాసిడర్ అనేది జగమెరిగిన సత్యం. జగన్



మీ దుష్ట లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి చెప్పిన అబద్ధమే వంద సార్లు చెబితే ఎల్లకాలం జనం నమ్మరు. అందేకు 11సీట్లతో బుద్ధి చెప్పారు.నిర్మాణాత్మక రాజకీ యాల వైపు మారకపోతే మీ వైసీపీ మునిగిపోక తప్పదు.

**జగన్ అబద్ధపు ఆరోపణ 2 :** కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలు ప్రజలకు చేరనీయకుండా కట్ చేశారు. చంద్రబాబుకు కొరుకుడు పడనిది ఒకే ఒకటి. అదే సోషల్ మీడియా.

**నిప్పులాంటి నిజం :** జగన్ పాలనలోనే కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి ఏబీఎన్, టీవీ5, ఈటీవీ ప్రసారాల్ని కట్ చేశారు. జీవో నెంబర్ 2430 తెచ్చి పత్రికా స్వాతంత్ర్యం హరించేశాడు. జీవో నెం. 1 తెచ్చి ప్రతిపక్షాలపై నిర్బంధాలు విధించాడు.అసెంబ్లీ కవరేజ్ కు ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఈటీవీ, టీవీ5, ఏబీఎన్‌లను అనుమతించలేదు. సాక్షికి యాడ్స్ ద్వారా రూ.430 కోట్లు ప్రజాధనం దోచిపెట్టారు. ఐప్యాక్, సజ్జల ఆధ్వ ర్యంలో వేలాది మందితో పెయిడ్ సోషల్ మీడియా సైకో గ్యాంగుల్ని సృష్టించారు. ప్రశ్నించే పార్టీలు, ప్రజా సంఘాలు, చివరకు కుటుంబ సభ్యుల శీల హననానికి పాల్పడుతున్న సైకో గ్యాంగులను విచ్చలవిడిగా అనుమతిస్తే సభ్య సమాజం ఏమౌతుంది? ఏ పౌరుని వ్యక్తిత్వానికైనా రక్షణ ఉంటుందా? దోపిడీ డబ్బు వెదజల్లి నేటికి రాష్ట్రంలోని నీలి మీడియాతోపాటు, కొంత జాతీయ మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నది మీరే. 11 ఏళ్ల నుండి కోర్టు విచారణకు హాజరు కాకుండా ఎలా వుండగలుతున్నారు?

**జగన్ అబద్ధపు ఆరోపణ.. 3:** 'ప్రజలకు మంచి చేసి కాకుండా, మభ్య పెట్టి, మోసం చేసి, అబద్ధాలాడి అధికారంలోకి రావాలని, దాన్ని ఇలాగే నిలబెట్టుకోవాలన్నది చంద్రబాబు సిద్ధాంతం

**నిప్పులాంటి నిజం :** పైన చెప్పిన లక్షణాలన్నీ అచ్చం జగన్ వే. తన దుష్ట లక్షణాల్ని చంద్రబాబుకు అంటగట్టి, చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం. జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు పది రూపాయలిచ్చి వారి వద్ద వంద దోచేశాడు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోయడమేకాక, పేదలకు మేలు చేసినట్లు అబద్ధపు ప్రచారాలకు వేల కోట్లు తగలేశాడు. పేదలకు చెప్పింది అబ్ధాలు కాబట్టే వారు, మరియు అభివృద్ధి చేయలేదు కాబట్టి జగన్ ను జనం 11 సీట్లతో పతనం చేశారు. జగన్ పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదనేది నిజం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అనేది జగమెరిగిన సత్యం. రాష్ట్రం దివాళా తీసినా ఐదు నెల్లోనే చంద్రబాబు 150కి పైగా మంచి పనులు చేశారు. 2019 లో చంద్రబాబు మీ అబద్ధపు ప్రచారాలకు, కుట్రలకు ఓడిపోకుండా కొనసాగి వుంటే ఈసరికే పోలవరం నదుల అనుసంధానం పూర్తయి, ఏపీ కరువు రహిత రాష్ట్రమయ్యేది. ప్రజా రాజధాని అమరావతి పూర్తి అయి 175 నియోజకవర్గాల యువతకు ఉద్యోగాలు, ఉపాధి వచ్చివుండేది.

**జగన్ అబద్ధపు ఆరోపణ 4 :** ఎప్పుడో రెండేళ్ల క్రిందట మా అమ్మ కారు బరస్ట్ అయితే, అప్పటి వీడియోను.. లేటెస్ట్‌గా ఇప్పుడే జరిగినట్టుగా, మీరు మీ ట్వీట్‌లో పెడుతూ, నాతల్లిని నేను చంపాలని అనుకొ న్నానని సిగ్గుమాలిన రీతిలో వ్యక్తిత్వ హననానికి దిగావు.

**నిప్పులాంటి నిజం :** ఎప్పుడు అనేది కాదు విజయమ్మగారి కొత్త కారు టైర్ బరస్ట్ అయ్యిందనేది నిజం. ఇది అసాధారణం కాదా? మీ తల్లిని కోర్టుకు మీరే లాగింది నిజం. ఆమెను వైకాపా గౌరవాధ్యక్షురాలిగా తొలగించింది నిజం. ఓడిపోయే విశాఖలో నిలబెట్టింది నిజం. వివేకానందరెడ్డి హంతకులను కాపాడుతున్నది నిజం. వివేకా హత్య నారాసుర రక్తచరిత్ర అని సాక్షిలో రాసింది నిజం. ఆస్తికోసం సునీత తన తండ్రి వివేకానందరెడ్డిని చంపించిందని మీ మీడియాలో రాయిస్తున్నది నిజం. అందరి వ్యక్తిత్వాలను మీ సైకో సోషల్ మీడియా ద్వారా హననం చేస్తున్నది నిజం కాదా జగన్?

**జగన్ అబద్ధం...5 :** వ్యవస్థీకృత నేరాల క్రింద అరెస్టు చేయాల్సింది ఎవరిని? జీవిత ఖైదు చేయాల్సింది ఎవరికి? చంద్రబాబుకు కాదా?

**నిప్పులాంటి నిజం:** క్రైం రికార్డు ఉన్నది జగన్ కే. సుమారు 38 తీవ్రమైన కేసులు విచారణలో ఉన్నవి. కోర్టు వాయిదాలకు 11 ఏళ్ల నుండి కుంటి సాకులతో తప్పించుకుని తిరుగుతున్నావు. కోర్టు వాయిదాలకు హాజరైతే జీవిత ఖైదు పడేది జగన్ కే. చంద్రబాబుపై తండ్రి తనయుల పాలనలో డజన్ల కొలది అక్రమ కేసులు, సభాసంఘాలు వేసి విచారణలు జరిపారు. ఒక్కదానికి రుజువు చూపలేక న్యాయస్థానాల్లో తెల్లముఖం పెట్టింది మీరు కాదా? చంద్రబాబుది చట్టబద్ధపాలన. జగన్ ది దోపిడీ, నేర సామ్రాజ్యమని తెలియందెవరికి? సాక్షి మరియు నీలి మీడియా అబద్ధాలతో వాస్తవాలను తారుమారు చేయడం ఇక సాధ్యం కాదు జగన్. ప్రజల్లో చైతన్యం వచ్చింది.

# పదికాలాల పాటు నిలవాలి

**- కోర్టు భవనాల నిర్మాణంపై హైకోర్టు జడ్జీల సూచన**

**- న్యాయవాదులు కమిటీగా ఏర్పడి బాధ్యతగా పర్యవేక్షించాలి**

**- బార్ అసోసియేషన్ సంకల్ప బలంతోనే కొత్త భవనాల మంజూరు**

**- పదిమంది హైకోర్టు న్యాయమూర్తులకు సత్కారం**

విజయనగరం (చైతన్యరథం) : రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ లేని విధంగా విజయనగరం జిల్లా కోర్టుకు ఆధునిక వసతులతో కూడిన నూతన భవన సముదాయం మంజూరయ్యాయని, సుదీర్ఘకాలం పాటు నిలిచేలా భవన నిర్మాణం సమయంలోనే న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని పలువురు హైకోర్టు న్యాయమూర్తులు సూచించారు. ముఖ్యంగా యువ న్యాయవాదులు చొరవ తీసుకోవాలన్నారు. విజయనగరం బార్ అసోసియేషన్ సంకల్పబలంతోనే నూతన భవనాల మంజూరు సాకారమయ్యిందని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులుగా, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా తమ వంతు పాత్రను నిర్వర్తించామని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా కోర్టు నూతన భవన సముదాయం నిర్మాణానికి రూ.100 కోట్లతో మంజూరు చేసిన నేపథ్యంలో ఈ జిల్లాకు గతంలో అడ్మినిస్ట్రేటివ్ జడ్జిలుగా పనిచేసిన పలువురు న్యాయమూర్తులకు, జిల్లా వాసులైన హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత పూర్వక అభినందన సభ ఆదివారం నగరంలోని రింగురోడ్డులో గల ఒక ఫంక్షన్ హాలులో నిర్వహించారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దోనాడి రమేష్, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ కె మన్మధరావు, జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ బి కృష్ణమోహన్, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి తదితరులను శాలువ, మొమెంటోతో విజయనగరం, విశాఖ, పార్వతీపురం జిల్లాల బార్ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ తేలికపాటి మట్టితో కూడిన నేలపై నిర్మించిన కారణంగానే గతంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన కోర్టు భవనాలు దెబ్బతిన్నాయని చెప్పారు. బార్ అసోసియేషన్ ధృఢ సంకల్పం వల్లే ఈ ప్రాజెక్టు సత్వరం కార్యరూపం దాల్చిందన్నారు. బార్ సభ్యుల కృషికి తన తోటి హైకోర్టు న్యాయమూర్తుల సహకారం లభించడంతోపాటు, జిల్లా వాసిగా సొంత జిల్లాకు న్యాయవ్యవస్థ పరిధిలో ఏదైనా చేయాలనే తన తపన తోడై భవనాల మంజూరు సాకారమైందన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యతగా జరిగేలా యువ న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. తన తండ్రి, తాతలకు విజయనగరంతో సంబంధ వుందని పేర్కొన్నారు. చీమలపాటి రవితోపాటు ఆయన తండ్రి, సీనియర్ న్యాయవాది శ్రీరామమూర్తిని కూడా కలసి సత్కరించారు.

యువ న్యాయవాదులకు నూతన కోర్టు భవనం ఒక దేవాలయం, విద్యాలయం వంటిదని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు. యువ న్యాయవాదులంతా తమ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి న్యాయాధికారులను అందించడంలో జిల్లా ముందువరసలో వుందని పేర్కొన్నారు. న్యాయవాదులు సమష్టిగా బాధ్యత తీసుకొని భవనం నిర్వహణపై శ్రద్ధ తీసుకుంటే భవనం జీవితకాలం పెరుగుతుందన్నారు.

కొన్ని వందల కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న భవనాన్ని పరిరక్షించుకొనే బాధ్యత న్యాయవాదులపైనే వుంటుందని జస్టిస్ కె.మన్మధరావు చెప్పారు. జిల్లా కోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాది, సాహిత్యవేత్త ఎస్.ఎస్.ఎస్.ఎస్.రాజు తాను రచించిన దేవునితో కాసేపు పుస్తకాన్ని చదివానని పేర్కొంటూ అదో గొప్ప పుస్తకంగా అభివర్ణించారు. జిల్లా




అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర్ రావు మాట్లాడుతూ కోర్టు భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేందుకు తన వంతుగా కృషిచేస్తానని చెప్పారు.

న్యాయమూర్తులను గౌరవించడంలో, న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటంలో జిల్లా ఎప్పుడూ ముందంజలోనే నిలుస్తోందని జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. బార్ అసోసియేషన్ లో వున్న ఐక్యత, పట్టుదల, సంకల్పంతోనే కొత్త భవనాల మంజూరు సాధ్యమైందని జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం జిల్లా కోర్టు నిర్వహిస్తున్న భవనాలను కోర్టు అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. జస్టిస్ కె.సురేష్ రెడ్డి, జస్టిస్ నిమ్మగడ్డ వెంకటే శ్వర్లు, జిల్లా జడ్జి సాయికళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ హరీష్, న్యాయవాది కెవిఎన్‌తమ్మన్నశెట్టి తదితరులు కూడా మాట్లాడారు.

జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణం త్వరగా పూర్తిచేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున తమ వంతు సహకారం అందిస్తామని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విజయనగరం జిల్లా విశిష్టతలు, ఇక్కడి ప్రముఖులతో కూడిన స్వల్ప నిడివి గల చిత్రాన్ని ప్రదర్శించారు. జిల్లా కోర్టు భవన నిర్మాణ విశేషాలతో కూడిన మరో చిత్రాన్ని కూడా ఈ సందర్భంగా ప్రదర్శించారు.

# సావధానంగా విన్నారు.. సానుకూలంగా స్పందించారు!



మంగళగిరి (చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు సమావేశమయ్యారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ వివరించారు. మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్యాంపు కార్యాలయంలో దాదాపు రెండున్నర గంటల సేపు చర్చించారు. గ్రామపంచాయతీల, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దాదాపు 26 డిమాండ్లను వారి ముందుంచి వాటి గురించి వివరించి పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.గ్రామ సచివాలయాలను గ్రామపంచాయతీలలో విలీనం చేసి సర్పంచుల ఆధ్వర్యంలో అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కేవలం 3వేల రూపాయలుగా ఉన్న సర్పంచ్, ఎంపీటీసీల గౌరవ వేతనాన్ని 15 వేలకు పెంచాలని 6 వేల రూపాయలుగా ఉన్న ఎంపీపీ, జడ్పీటీసీ ల గౌరవ వేతనాన్ని 30 వేలకు పెంచాలని కోరారు. మైనర్ గ్రామపంచాయతీలకు విద్యుత్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. క్లాప్ మిత్రలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలే జీతాలు చెల్లించాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు , జడ్పీటీసీలు వారి కుటుంబాలతో తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనానికి సంవత్సరంలో ఒకసారి ప్రోటోకాల్ దర్శనం ఇప్పించాలని కోరారు. ఇటీవల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా 4500 కోట్ల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు విడుదల చేసినందుకు పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే క్యాబినెట్లో చర్చించి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# వీలైనంత త్వరగా భోగాపురం

**- ఎయిర్‌పోర్టు నిర్మాణంపై రామ్మోహన్‌నాయుడు హామీ**



భోగాపురం (చైతన్య రథం): విజయనగరం జిల్లాలోని భోగాపురం విమానాశ్రయాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు తెలిపారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. విమానాశ్రయ సేవలు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర మంత్రి ప్రతి నెలా నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా జాతీయస్థాయి ప్రమాణాలతో పూర్తి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దానికి అనుగుణంగా భవిష్యత్తులో కార్యక్రమాలు చేపడతామని రామ్మోహన్నాయుడు తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక పరిస్థితులు పెరిగాయని, టూరిజం పెరిగిందని, చిన్న చిన్న వ్యాపారాలు వృద్ధి చెందాయని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని విమానాశ్రయాన్ని తొందరగా పూర్తి చేస్తే అన్ని విధాలుగా విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

# మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలు

**- మంత్రి నారాయణ వెల్లడి**



నెల్లూరు: మున్సిపల్ శాఖలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నట్లు ఆ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఉత్తమ విధానాన్ని ఏపీకి తీసుకొచ్చామని వెల్లడించారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల సర్వర్లను అనుసంధానం చేసి, నూతన విధానాన్ని డిసెంబర్ నుంచి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 2014-19లో భవన నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ విధానం తీసుకొస్తే.. వైకాపా ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసి, టౌన్ ప్లానింగ్ విభాగాన్ని అవినీతిమయం చేసిందన్నారు. టౌన్ ప్లానింగ్ అప్రూవల్ సిస్టంపై అధ్యయనం చేసి, నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. మున్సిపల్ శాఖ సర్వర్లతో అన్ని శాఖల సర్వర్లను అనుసంధానం చేసి, వెబ్సైట్ ద్వారానే అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఉచిత ఇసుకను అమ్మితే కఠిన చర్యలు

**- మంత్రి కందుల దుర్గేష్**



అమరావతి/ నిడదవోలు (చైతన్యరథం): సామాన్య ప్రజలకు, భవన నిర్మాణ కార్మికులకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కొంతమంది అత్యాశపరులు ఇసుకను ఉచితంగా కాకుండా లాభాపేక్షతో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిసిందన్నారు. ప్రభుత్వం ఇసుకకు నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా అమ్మటానికి వీల్లేదని స్పష్టంగా చెప్పామన్నారు. ఈ విషయంలో ఎవరి మాటలు నమ్మవద్దని మంత్రి సూచించారు.. ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందన్నారు. ఇసుకకు ఎటువంటి ధర నిర్ణయించలేదన్నారు. కేవలం తవ్వుకోవడానికి, తరలించు వాహనాల చార్జీలు మాత్రమే ఉన్నాయన్నారు. ఇసుక కొనుక్కునేందుకు ఎటువంటి ధరను ప్రభుత్వం నిర్ణయించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక పేరు చెప్పి ఎవరైనా వసూలు చేస్తే వెంటనే పోలీసు, రెవిన్యూ సిబ్బందికి తెలియజేయాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి కోరారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. మనందరం కలిసి బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని, తద్వారా సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కలుగుతుందని అన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్థికశాఖ కార్యదర్శిగా రొనాల్డ్ రాస్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా కె.కన్నబాబు పూర్తి అదనపు బాధ్యతలతో నియమితులయ్యారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీగా బి అనిల్ కుమార్‌రెడ్డి, కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ అదనపు కార్యదర్శిగా గంధం చంద్రుడు, వ్యవసాయ, సహకారశాఖ డిప్యూటీ సెక్రటరీగా డి హరిత బదిలీ అయ్యారు.

# ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలకు యల్లాప్రగడ పేరు



అమరావతి (చైతన్య రథం): వైద్య విభాగంలో కీలకమైన ఆవిష్కరణలు చేసిన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావుకు సముచిత గౌరవం లభించింది. ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాలకు ఆయన పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏదైనా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎల్లాప్రగడ సుబ్బారావు పెట్టాలనే ప్రతిపాదనను పరిశీలించాలని వైద్య ఆరోగ్యశాఖను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన విషయం తెలిసిందే. తాను చేసిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీఎంకు ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రపంచానికి పలు ఔషధాలు అందించిన శాస్త్రవేత్త సుబ్బారావు స్వస్థలం భీమవరం. ఆయన రాజమహేంద్రవరంలో చదువుకున్నారు. కాబట్టి కొత్తగా ఏర్పాటు చేసిన ఏలూరు, రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఒక దానికి ఆయన పేరు పెడితే సముచితంగా ఉంటుంది. తొలి టెట్రాసైక్లిన్ యాంటీ బయోటిక్ 'అరియోమైసిన్'ను సుబ్బారావు కనుగొన్నారు. బోద, క్షయ వ్యాధుల కట్టడికి ఔషధాలు రూపొందించారు. క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీకి వాడే తొలితరం డ్రగ్‌ను అభివృద్ధి చేశారు' అని పేర్కొన్నారు.

# హోంమంత్రిపై అసభ్యకర పోస్టులు నిందితుడికి 14 రోజులు రిమాండ్

అమరావతి (చైతన్య రథం): ఏపీ హోంమంత్రి అనితపై సామాజిక మధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వైకాపా సోషల్ మీడియా కార్యకర్త బద్దం అశోక్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. నిజామాబాద్‌లో ఉన్నాడని తెలుసుకొని మంగళగిరి గ్రామీణ పోలీసులు శనివారం రాత్రి అతడిని అదుపులోకి తీసుకొని గుంటూరు సీసీఎస్‌కి తరలించారు. అక్కడ దాదాపు 6 గంటలపాటు ప్రశ్నించిన పోలీసులు.. ఆదివారం మంగళగిరి న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం అశోక్‌రెడ్డిని గుంటూరు జిల్లా జైలుకి తరలించారు. నిందితుడిపై రాష్ట్రవ్యాప్తంగా 8 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

***ముంబయి నటి కేసు..***

# మూడురోజుల సీఐడీ కస్టడీకి వైకాపా నేత విద్యాసాగర్



అమరావతి (చైతన్య రథం): ఏపీవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముంబయి నటి కేసులో ప్రధాన నిందితుడు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తదనంతరం ఈ కేసును సీఐడీకి బదిలీ చేశారు. తాజాగా విజయవాడ సీఐడీ కోర్టు మూడు రోజులపాటు సీఐడీ కస్టడీకి అనుమతిచ్చింది. దీంతో విచారణ నిమిత్తం కుక్కల విద్యాసాగర్‌ను గుంటూరు తీసుకువచ్చిన పోలీసులు.. తొలుత జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. గుంటూరు సీఐడీ కార్యాలయంలోనే మూడురోజులపాటు విద్యాసాగర్‌ను సీఐడీ విచారించనుంది.

# అవినీతిపరుల భరతం పడతాం

◆జార్ఖండ్‌ను దోచుకున్న సోరెన్ సర్కార్

◆ప్రధాని నరేంద్ర మోదీ

రాంచీ, నవంబర్ 10: భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే అవినీతిపరులను గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. హేమంత్ సోరెన్ సారథ్యంలోని సర్కార్.. జార్ఖండ్ రాష్ట్రాన్ని భారీగా దోచుకుందని ప్రధాని ఆరోపించారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బొకారోలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జార్ఖండ్ ముక్తి మోర్చ (జేఎంఎం), కాంగ్రెస్ పార్టీల సంకీర్ణ ప్రభుత్వంలో అక్రమంగా దోచుకున్న భారీ నగదును రికవరీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ నగదును జార్ఖండ్ ప్రజలతోపాటు వారి పిల్లల భవిష్యత్తు కోసం వినియోగిస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇసుక, అక్రమ మైనింగ్ ద్వారా జేఎంఎం నేతలు కోట్లాది రూపాయిలను అక్రమంగా దోచుకున్నారని మండిపడ్డారు.



దీంతో అయా పార్టీల నేతల వద్ద భారీగా నగదు చేరిందన్నారు. ఈ నగదంతా వారి వద్దకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇదంతా ప్రజల నుంచి దోచుకున్నదేనని ప్రధాని మోదీ తెలిపారు. అలాగే 2014 అనంతరం జార్ఖండ్ రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. గత యూపీఏ హయాంలో కేవలం రూ. 80 వేల కోట్ల నిధులు మాత్రమే జార్ఖండ్ రాష్ట్రానికి కేటాయించిందని అన్నారు. కానీ తమ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో ఈ రాష్ట్రానికి రూ.3 లక్ష కోట్లు కేటాయించిందని వెల్లడించారు.

తద్వారా జార్ఖండ్‌కు కేంద్రంలోని తమ ప్రభుత్వం మద్దతుగా నిలిచిందని ఆయన వివరించారు. జార్ఖండ్ రాష్ట్రాభివృద్ధికి బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీక్‌తోపాటు రిక్రూట్‌మెంట్ మాఫియా చేస్తున్న ఆగడాలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ వివరించారు.

ఈ పేపర్ లీక్, రిక్రూట్‌మెంట్ మాఫియాలను సృష్టించిందే జేఎంఎం, కాంగ్రెస్ పార్టీల భాగస్వామ్య ప్రభుత్వమేనని ప్రధాని ఆరోపించారు. దీంతో జార్ఖండ్ యువత బంగారు భవిష్యత్తుకు గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో ప్రమేయం ఉన్నవారిని గుర్తించి.. వారిని జైలుకు పంపిస్తామని తెలిపారు. కాగా జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా.. నవంబర్ 13, 20వ తేదీన జరగనున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెలువడనున్న సంగతి తెలిసిందే.

## సీజేఐగా నేడు జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతల స్వీకరణ

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం ఆదివారం ముగిసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు.

ఢిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ ఖన్నా.. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్. ఖన్నా సమీప బంధువు.

1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్



లీగల్ సర్వీస్ అథారటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా పనిచేశారు.

ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ ఖన్నా.. తొలిరోజుల్లో తీస్ హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేశారు.

ఆదాయపన్ను శాఖ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సుదీర్ఘకాలం కొనసాగారు. 2004లో ఢిల్లీ నేషనల్ కాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు.

2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు అందుకున్నారు.

2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ ఖన్నా.. 2025 మే 13 వరకు ఆ పదవిలో కొనసాగుతారు.

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా కూడా ఒకరు.

కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దు చేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు సురక్షితమైనవని, బోగస్ ఓట్ల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గతంలో తీర్పు వెలువరించింది.

లోక్‌సభ ఎన్నికల వేళ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారి మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

పెండింగ్ కేసులు తగ్గించడం, సాధ్యమైనంత త్వరగా తీర్పులు ఇచ్చేందుకు ఆయన ప్రాధాన్యం ఇస్తారు.



## ఢిల్లీలో కెనడా ఎంబసీ వద్ద నిరసన

◆బారికేడ్లు పైకెక్కిన నిరసనకారులు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని కెనడా రాయబార కార్యాలయం వద్ద హిందువులు, సిక్కులు ఆదివారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కెనడాలోని బ్రాంప్టన్‌లో హిందూ దేవాలయంపై ఖలిస్థాన్ అనుకూల గుంపు దాడిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చాణక్యపురిలోని కెనడా హైకమిషన్ వద్ద భద్రతను పెంచారు. పోలీసులు, భద్రతా సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించారు. కెనడియన్ ఎంబసీ వద్ద పలు వరుసల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాగా, నిరసనకు పిలుపునిచ్చిన హిందూ, సిక్కు గ్లోబల్ ఫోరమ్ కార్యకర్తలు కొన్ని బారికేడ్లను పడేశారు. మరికొన్నింటిపైకి ఎక్కారు. 'హిందువులు, సిక్కులు ఐక్యంగా ఉన్నారు. కెనడాలోని దేవాలయాలను అవమానిస్తే భారతీయులు సహించరు' అని రాసి ఉన్న ప్లకార్డులు, జాతీయ జెండాలను ప్రదర్శించారు. భారత్‌కు అనుకూలంగా, కెనడాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు నిరసనకారులు మరింత ముందుకు రాకుండా పోలీసులు, భద్రతా సిబ్బంది రక్షణగా నిలిచి వారిని అడ్డుకున్నారు.

## పరారీలో తమిళ నటి కస్తూరి!

చెన్నై: తెలుగు వారిని కించపరిచే వ్యాఖ్యలు చేసిన తమిళ నటి కస్తూరి పరారీలో ఉన్నారు. ఆమె ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. ఇంటికి తాళం వేసింది. దాంతో ఈ కేసులో కస్తూరికి సమన్లు ఇవ్వడం పోలీసులకు కష్టంగా మారింది. కొద్ది రోజుల క్రితం నటి కస్తూరి తెలుగువారిపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఓ రాజకీయ సభలో ఆమె తెలుగు వారిని కించపరుస్తూ మాట్లాడారు. ఆమె వ్యాఖ్యలపై తెలుగు సంఘాలు మండిపడ్డాయి.



దాంతో ఆమె తన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. తాను తెలుగు వారిని కించపరిచే ఉద్దేశంతో ఆ వ్యాఖ్యలు చేయలేదని ప్రకటించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. మూడు రోజుల క్రితం కస్తూరిపై చెన్నైలో ఇదే విషయమై కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు ఆమెకు సమన్లు అందజేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో ఫోన్ చేశారు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది.

దాంతో నటి కస్తూరి పారిపోయారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆమె ఎక్కడుందనే విషయంలో స్పష్టమైన సమాచారం లేదు. అన్నమయ్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కస్తూరి ఆ తర్వాత పలు సినిమాల్లో నటించారు. ఓ తెలుగు సీరియల్‌లోనూ లీడ్ రోల్ పోషించి మంచి గుర్తింపు పొందారు. అందుకే తెలుగులో అవకాశాలు పొందుతూ తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమేంటని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇటీవల నటి కస్తూరి ఓ రాజకీయ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె.. 'తమిళనాడులో అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగువారు వచ్చేవారు' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

## కుటుంబ పాలనకు బీజేపీ వ్యతిరేకం

◆ కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టీకరణ

ముంబై: కుటుంబ పాలనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఉద్ధవ్ థాకరే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ చీలిపోవడానికి కారణం వివరిస్తూ, ఏక్‌నాథ్ షిండేకు బదులుగా ఉద్ధవ్ థాకరే తన కుమారుడికి ప్రాధాన్యత నిచ్చారని, అజిత్ పవార్‌కు బదులు తన కుమార్తెకు శరద్ పవార్ ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే ఆ పార్టీల్లో చీలిక వచ్చిందేకానీ, బీజేపీ కారణం కాదన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి ప్రభుత్వం తిరిగి గెలిస్తే పగ్గాలు చేపట్టే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆదివారం నాడిక్కడ ఎన్నికల మేనిఫెస్టో విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మహాయుతి ప్రభుత్వం పూర్తి మెజారిటీతో తిరిగి అధికారంలోకి వస్తుందని, ఎన్నికల అనంతరం భాగస్వామ్య పార్టీలు సమావేశమై తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.

భాగస్వామ్య పార్టీలైన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ తమతమ మేనిఫెస్టోలను విడుదల చేశాయని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలకు చెందిన మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసి హామీల ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ధారిస్తుందని అమిత్ షా తెలిపారు. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేనే అని, ఎన్నికల అనంతరం మూడు పార్టీలు సమావేశమై సీఎంను నిర్ణయిస్తారని చెప్పారు.

రిజర్వేషన్లను బీజేపీ బలహీనపరుస్తోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదన్నారు. ఓబీసీలకు



రిజర్వేషన్లను మోదీ ప్రభుత్వం కల్పించిందని, తాము రిజర్వేషన్లను పటిష్టం చేశామని చెప్పారు. కులాల పరంగా దేశాన్ని విడగొట్టేందుకే కాంగ్రెస్ కుల రాజకీయాలుకు పాల్పడుతోందని ఎద్దేవా చేశారు.

### నేడు భారత్ పర్యటనకు రష్యా తొలి డిప్యూటీ పీఎం రాక

న్యూఢిల్లీ: రష్యా తొలి డిప్యూటీ పీఎం డెనిస్ మాంట్‌రోవ్ భారత్‌లో పర్యటించనున్నట్లుగా ఆ దేశ రాయబార కార్యాలయం ఆదివారం పేర్కొంది. ఇందులో భాగంగా నవంబర్ 11న ముంబయిలో జరగనున్న రష్యన్ - ఇండియన్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ సెషన్ లో ఆయన పాల్గొననున్నారని తెలిపింది. ఇరు దేశాల పారిశ్రామికవేత్తల మధ్య సహకారం, రవాణా లాజిస్టిక్స్, ఫైనాన్స్, డిజిటల్ టెక్నాలజీలు సంబంధాలను విస్తరించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వెల్లడించింది. దీనిని బిజినెస్ కౌన్సిల్ ఫర్ కోఆపరేషన్ విత్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తోందని రాయబార కార్యాలయం పేర్కొంది. నవంబర్ 12న ఇంటర్ గవర్నమెంటల్ రష్యన్-ఇండియన్ కమిషన్ నిర్వహించే కీలక సమావేశంలో డెనిస్ మంటురోవ్ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో సమావేశం అవుతారని వెల్లడించింది.